# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 16 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 287 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





2

తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తిగా

## జస్టిస్ సుజయ్‌పాల్

న్యూఢిల్లీ స్థానానికి

## కేజ్రీవాల్ నామినేషన్



2

ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు...

# దేశద్రోహం కావా?

### అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠ దినోత్సవాన్ని నిజమైన స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలన్న మోహన్ భగవత్

- భారత రాజ్యాంగం ఆనాటి స్ఫూర్తికి తగినట్లు లేదన్న భగవత్
- మరో దేశం అయితే ఆయన్ను అరెస్టు చేసేవారు
- రాజ్యాంగం చెల్లదు అన్నట్లు ప్రవర్తిస్తున్న భగవత్
- మోహన్ భగవత్ వ్యాఖ్యలను తప్పుబట్టిన రాహుల్
- ఇందిరా గాంధీ భవన్ ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ జనవరి 15 (నిఘా న్యూస్):** అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపనను స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ఢిల్లీలో ఇందిరా గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయన్నారు. మరో దేశం అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని ఆరోపించారు. ఆ కేసులో భగవత్‌ను విచారించేవారన్నారు. శ్రీ రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కి మంగళవారం ఇండోర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ దేవి అహల్య అవార్డును భగవత్ అందజేశారు. ఆ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ట దినోత్సవాన్ని నిజమైన స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. భారత దేశం పలు శతాబ్దాల పాటు శత్రు దాడులతో సతమతం అయ్యిందన్నారు. బ్రిటీష్ పాలకుల నుంచి 1947, ఆగస్టు 15వ తేదీన భాతర్‌కు ..మిగతా 2లో

## కాంగ్రెస్ నూతన కార్యాలయం ప్రారంభం



2

## భగవత్ వ్యాఖ్యలను మోడీ సమర్థిస్తారా!

బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ
బీజేపీ చేస్తున్న
ఆరోపణలనే బీఆర్ఎస్ చేస్తుంది
బీఆర్ఎస్ కాదు.. బీఆర్ఎస్ఎస్
గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు



2



## చంద్రబాబుకు ఊరట కల్పించిన సుప్రీం

### గత ప్రభుత్వ బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ జనవరి15 (నిఘా న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడిరచారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ బుధవారం ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ..మిగతా 2లో

## తిరుమలలో మరో దారుణం

రెండవ అంతస్తు నుంచి పడి
మూడేళ్ల బాలుడు మృతి



2



మటన్, చికెన్ కాంబోలో

## మందు చుక్క

తెలుగు రాష్ట్రాలలో భారీ డిమాండ్..
ఉదయం నుండే షాపుల వద్ద క్యూలు
కనుమ వేడుకల్లో పశువులకు పూజలు

2


కోడి పందాలలో చేతులు మారిన

## వందల కోట్లు

విజేతలకు లక్షల్లో
బహుమతులు అందజేసిన నిర్వాహకులు
కత్తులు దూసిన కోళ్లు, పండగ చేసుకున్న విజేతలు



2



## నీటిపారుదల శాఖపై సీఎం సమీక్ష

**న్యూఢిల్లీ జనవరి 15 (నిఘా న్యూస్):** నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఢిల్లీలోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వీ శేషాద్రి, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు.

మే రెండు నుంచి ఐదు వరకు

## ఇంజినీరింగ్ పరీక్షలు

టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు



2



100 దేశాలకు రక్షణ ఉత్పత్తుల

## ఎగుమతులు

### ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలి

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు
యుద్ధ నౌకలను జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

**ముంబయి జనవరి 15(నిఘా న్యూస్):** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడిరది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ..మిగతా 2లో

# సుప్రీంలో కేటీఆర్‌కు ఎదురుదెబ్బ

### క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

పిటిషన్‌ను విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించిన కోర్టు
చర్చనీయాంశంగా మారిన కేటీఆర్ అరెస్టు



**న్యూఢిల్లీ జనవరి15(నిఘా న్యూస్):** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా–ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం విచారణ ..మిగతా 2లో

## రౌడీలతో అడ్డుకుంటున్నారు: మంచు మనోజ్

మంచు మనోజ్‌ను అడ్డుకున్న పోలీసులు
మోహన్‌బాబు యూనివర్సిటీలోకి అనుమతి లేదని వెల్లడి
అవసరమైతే ఎస్పీ దగ్గర వెళ్తానన్న మనోజ్

**తిరుపతి జనవరి 15 (నిఘా న్యూస్):** తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ దగ్గర టెన్షన్ వాతావరణానికి ఫుల్‌స్టాప్ పడింది. తాత, నాన్నమ్మలకు నివాళులర్పించేందుకు వచ్చిన మంచు మనోజ్ దంపతులను పోలీసులు రెండుసార్లు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆ తర్వాత పోలీసుల జోక్యంతో మంచు మనోజ్ దంపతులు వర్సిటీ లోపలికి వెళ్లి తాత, నాన్నమ్మల సమాధులకు నివాళులర్పించారు. అనంతరం బయటకు వచ్చిన మంచు మనోజ్ మీడియాతో మాట్లాడారు. తనను అడ్డుకునేందుకు పలు ప్రాంతాల ..మిగతా 2లో





ఆప్, బీజేపి కాంగ్రెస్ మధ్య

## హై వోల్టేజ్ డైలాగ్ వార్

ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్ ఈడీ
విచారణకు కేంద్రం అనుమతి
ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

2



పార్లమెంటు వరకే

## కూటమి నేతల పొత్తు

తరువాత ఎవరిదారి వారిదే అన్న అఖిలేశ్
అఖిలేశ్ వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్
అదే తీరులో వ్యాఖ్యానించిన
ఎన్సీపి నేత శరద్ పవార్

2



## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు... దేశద్రోహం కావా?

మొదటి పేజీ తరువాయి...

రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని భగవత్ తెలిపారు. ఆ తర్వాత రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. కానీ ఆ రాజ్యాంగం ఆ నాటి స్ఫూర్తికి తగినట్లు లేదన్నారు. అయితే భగవత్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ విమర్శించారు. భారత స్వాతంత్రోద్యమం గురించి ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి ఆర్ఎస్ఎస్ చీఫ్ మాట్లాడుతున్నారు. కానీ ఆయన ఇండోర్‌లో మాట్లాడిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తుందన్నారు. రాజ్యాంగం చెల్లదు అన్నట్లు ఆయన మాట్లాడుతున్నారని విమర్శించారు. పబ్లిక్‌గా ధైర్యంగా ఆయన మాట్లాడుతున్నారని, మరో దేశంలో అయితే ఆయన్ను అరెస్టు చేసేవారని రాహుల్ పేర్కొన్నారు. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం రాలేదనడం ప్రతి భారతీయుడికి అవమానమే అన్నారు.

## న్యూఢిల్లీ స్థానానికి కేజ్రీవాల్ నామినేషన్

**న్యూఢిల్లీ జనవరి 15 (నిఘా న్యూస్):** వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల కాగా 17వ తేదీ వరకు నామినేషన్‌లకు అవకాశం కల్పించారు. ఇక గడువు సమీపిస్తుండటంతో రాజధానిలో నామినేషన్‌లు జోరందుకున్నాయి. ఇప్పటికే కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢిల్లీ సీఎం అతిశీ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి కన్నాట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్

**హైదరాబాద్ జనవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితు లయ్యారు.

## 100 దేశాలకు రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు

మొదటి పేజీ తరువాయి...

ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్ర తీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఐఎన్ఎస్ సూరత్, పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం. ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధ నౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## రౌడీలతో అడ్డుకుంటున్నారు: మంచు మనోజ్

మొదటి పేజీ తరువాయి...

నుంచి రౌడీలను తీసుకు వచ్చారన్నారు. అయితే తాను రౌడీలను చూసి వెళ్లడం లేదని, పోలీసుల మాట మీద గౌరవంతో వెళ్తున్నానని చెప్పారు. కోర్టు నోటీసులు తనకు అందలేదని పేర్కొన్నారు. ఉదయం మనోజ్ కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో మోహన్ బాబు యూనివర్సిటీకి భారీ ర్యాలీతో చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టు ఆర్డర్ నేపథ్యంలో లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల సూచనతో వెనుదిరిగిన మనోజ్ నేరుగా నారావారిపల్లె వెళ్లారు. ఆ పర్యటన అనంతరం మళ్లీ వర్సిటీ దగ్గరకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. తాత, నానమ్మ సమాధుల వద్ద నివాళులర్పించేందుకు వచ్చానని మంచు మనోజ్ పోలీసులకు తెలిపారు. తాత, నానమ్మకు నివాళులర్పించేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. అయితే కోర్టు ఉత్తర్వుల దృష్ట్యా అనుమతించలేమని పోలీసులు మనోజ్‌కి వివరించారు. అవ్వ, తాత సమాధుల వద్దకు అనుమతించరా అంటూ మనోజ్ ప్రశ్నించారు. గేట్లు తీయాలంటూ గట్టిగా కేకలు వేశారు. ఈ నేపథ్యంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఉదయం మోహన్‌బాబు వర్సిటీలోనికి అనుమతించకపోవడం వల్ల అక్కడినుంచి వెళ్లిపోయిన మంచు మనోజ్ నారావారిపల్లెలో మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. భార్య మౌనికతో కలిసి లోకేశ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు సమావేశం కొనసాగింది. అనంతరం ఎ.రంగంపేటలో జరుగుతున్న పశువుల పండగలో మంచు మనోజ్ దంపతులు పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా వారు మరోసారి మోహన్‌బాబు వర్సిటీకి వచ్చారు.

### మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద భారీ బందోబస్తు

మరోవైపు మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇప్పటికే యూనివర్సిటీలో మోహన్‌బాబు, మంచు విష్ణు ఉన్నారు. ఈ క్రమంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. కాలేజీ పరిసర ప్రాంతాల్లోకి ఎవ్వరినీ అనుమతించడం లేదు. గేట్లను కూడా మూసివేశారు.

# సుప్రీంలో కేటీఆర్‌కు ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి...

జరిపింది. దీంతో ఆయనకు ఇక ఏసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం. త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించు కుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరఫున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని, కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఏ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరఫు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ, సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

## పార్లమెంటు వరకే కూటమి నేతల పొత్తు

**న్యూఢిల్లీ జనవరి15(నిఘా న్యూస్):** ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజీవ్రాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకున్నామని, అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ దిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడిరచడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడిరచడమే తమ లక్ష్యమన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో పోటీకే 'ఇండియా' కూటమి ఏర్పడిరదని, అసెంబ్లీ, స్థానిక ఎన్నికల గురించి తాము ఎప్పుడూ చర్చించలేదని పేర్కొన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే అరవింద్ కేజీవ్రాల్ కు కూటమి పార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి ఏర్పడినప్పుడు దేశ సమస్యలు, జాతీయ స్థాయి ఎన్నికల గురించి మాత్రమే చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు ప్రస్తావనకు రాలేదు అని ముంబయిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. ముంబయి స్థానిక



ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలా లేదా విడివిడిగానే బరిలోకి దిగాలా అనేది నిర్ణయించేందుకు 8-10 రోజుల్లో పార్టీలు సమావేశమవుతాయని చెప్పారు. కూటమిలో తమ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజీవ్రాల్‌కు ఎన్సీపీ(ఎస్పీ) మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ చెప్పడాన్ని పవార్ తోసిపుచ్చారు. విపక్షాలన్నీ కలిసి కేజీవ్రాల్‌కు సాయం చేయాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంతో వాటికి తెర పడినట్లయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీన్ని శరద్ పవార్ కొట్టిపారేశారు. హోంమంత్రి పదవి మర్యాదను కొనసాగించాలని హితవు పలికారు. భుజ్ భూకంపం సమయంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని వాజ్‌పేయీ తనను విపత్తు ప్రతిస్పందన నిర్వహణ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించారని గుర్తుచేశారు. ప్రస్తుత నేతల మధ్య సత్సంబంధాలు కొరవడ్డాయన్నారు. ఎన్డీయేకు మద్దతు ఇస్తారనే ఊహాగానాలపై స్పందిస్తూ తమ పార్టీకి చెందిన ఒక్క ఎంపీ కూడా భాజపాతో వెళ్లేందుకు ఇష్టపడటం లేదన్నారు.

## చంద్రబాబుకు ఊరట కల్పించిన సుప్రీం

మొదటి పేజీ తరువాయి...

ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు సంబంధం ఏంటి మీరెందుకు ఇందులో జోక్యం చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు.



ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.



## మటన్, చికెన్ కాంబోలో మందు చుక్క

**అమరావతి జనవరి 15(నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజలు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసుకున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్, మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు ఫిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళ్లు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. కేజీ రూ. 900 చెబుతున్నా కొనుగోళ్లు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతున్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సందర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొరకడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతున్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనందంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. రోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఒక్క రోజే భారీగా ఆదాయం వస్తుందని మద్యం షాపుల యజమానులు చెబుతున్నారు.

## ఆప్, బీజేపి కాంగ్రెస్ మధ్య హై వోల్టేజ్ డైలాగ్ వార్

**న్యూఢిల్లీ జనవరి15 (నిఘా న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య హై వోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది. అయితే ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజీవ్రాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కేజీవ్రాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతో పాటు విచారించింది. కాగా 2024 మార్చి 21న కేజీవ్రాల్‌ను ఇడి మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజీవ్రాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇడి ప్రాసిక్యూట్ చేయబోతోంది.

## తిరుమలలో మరో దారుణం

### రెండవ అంతస్థు నుంచి పడి మూడేళ్ల బాలుడు మృతి

**తిరుమల జనవరి 15 (నిఘా న్యూస్):** తిరుమలలో మరో దారుణం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ లో వున్న యాత్రికుల వసతి సముదాయంలో రెండవ అంతస్థు నుంచి పడి మూడు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. కడప టౌన్ చిన్న చౌక్ కి చెందిన శ్రీనివాసులు, కృష్ణవేణి దంపతుల రెండవ కుమారుడు సాత్విక్ శ్రీనివాస రాజు ప్రమాదవశాత్తూ రెండవ అంతస్థు పై నుంచి పడి మృతి చెందాడు. దీంతో శ్రీనివాస్ కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

## భగవత్ వ్యాఖ్యలను మోడీ సమర్థిస్తారా..!

**న్యూఢిల్లీ జనవరి15 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే, తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా,లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్య సమర యోధుల పక్షాన నిలుస్తారా, అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

## కాంగ్రెస్ నూతన కార్యాలయం ప్రారంభం

**న్యూఢిల్లీ జనవరి 15 (నిఘా న్యూస్)::** ఢల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. 9 కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ నూతన కార్యాలయాన్ని నిర్మించారు. కొత్త కార్యాలయాన్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల చీఫ్‌లు మొత్తం 400 మంది లీడర్లు పాల్గొన్నారు. కాగా, గత ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24వ నెంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగాయి. అయితే, ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అందుకు అనుగుణంగా అన్ని పార్టీలు సొంత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇక 2008లో దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణానికి కేంద్రం స్థలం కేటాయించింది. దీంతో 2009లో కార్యాలయం నిర్మాణ పనులు మొదలు పెట్టగా 15 ఏళ్లుగా ఈ నిర్మాణ పనులు సాగాయి.

## కోడి పందాలలో... చేతులు మారిన వందల కోట్లు

**అమరావతి జనవరి 15 (నిఘా న్యూస్):** కోడిపందేలు, గుండాటలు, పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మనుషులేం ఉండరు. కాకపోతే ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు, పెడుతున్న పందేలను చూస్తే, ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ రెండ్రోజుల్లోనే అంటే భోగి, సంక్రాంతికి కలిపి కనీసం వెయ్యి కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు పండక్కి వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది ఏకంగా మూడు వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్‌లో 3 వేల కోట్లు దాటుతుందని అంచనా. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు జరిగినట్టు చెబుతున్నారు. ఇక మొత్తం గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో జరిగే కోడిపందేలను కూడా లెక్కేస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే. కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో ఏకంగా 10 కోట్లకు పైన పందేలు జరిగినట్టు చెబుతున్నారు. పైగా ఈసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి. దీంతో, చాలాచోట్ల పోలీసులు చూసీచూడనట్టుగా వ్యవహరించారు. ఈసారి ఏపీ సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లోనూ జోరుగా కోడి పందేలు జరిగాయి. భోగికి ముందే తెలంగాణలోని ఆంధ్రా సరిహద్దుల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఈసారి పందాల్లో ట్రెండ్ మార్చారు. లక్షల విలువైన బహుమతులను సైతం ప్రకటించారు. కోడిపందేల్లో గెలిచిన వారికి మహీంద్రా థార్ కారు, బుల్లెట్ బండ్లు, యూనికార్న్ బైక్‌లను గిఫ్టులుగా ఇస్తున్నారు. పందేలు ఆడ్డానికి కోళ్లతో వచ్చిన కొందరు బైక్‌లు గెలిచి రయ్‌మంటూ ఇళ్లకెళ్లారు. అలాగని డబ్బులు ఇవ్వరని కాదు. పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే, నిర్వాహకులకు ఎక్కువ కమిషన్ వస్తుంది. అందుకే ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తోంది.

## మే రెండు నుంచి ఐదు వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్ జనవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడిరచింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

# పతంగులు ఎగరవేసిన కార్పొరేటర్ గీత



చిలుకా నగర్, జనవరి 15 (నిఘా న్యూస్): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, బన్నాల గీత ఆనందో ఉత్సవాలతో జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్నేహితులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన కురుమ సంఘం నేతలు



కరీంనగర్, జనవరి 15 (నిఘా న్యూస్): మకర సంక్రాంతి పర్వ దినం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి శాలువాతో సన్మానం చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన కురుమ సంఘం నాయకులు అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులు కదారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల భీరయ్య కురుమ. ఈ సంధర్భంగా కురుమల సమస్యలు వివరించి పరిష్కారం చేయవలసినదిగా కోరడమైనది.

# వైభవంగా రామప్ప జాతర

## గుట్టపైన బండ్ల ఊరేగింపు విన్యాసాలు

## గడప గడపకు షావ ఊరేగింపు




తూప్రాన్, జనవరి 15 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ పరిధిలోని అతి ప్రాచీన విశిష్టత కలిగిన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కన్నుల పండువగా జాతర ఉత్సవాలు కొనసాగాయి. ఇస్లాంపూర్ గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం గ్రామంలో నుండి ఎడ్ల బండ్లను అలంకరించి ఊరేగింపుగా పనివార్ల ఆట పాటలతో రామప్ప గుడి పైకి తీసుకెళ్లి ప్రదక్షిణలు, బుధవారం సీతారాముల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు తూప్రాన్ మండలం, పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆ రామలింగేశ్వర స్వామి వద్ద పూజలు చేయించుకొని ఆశీర్వాదములు పొందారు. రామప్ప గుట్ట పైన తీరొక్క తినుబండారాల దుకాణాలు, ఆట బొమ్మల దుకాణాలు, కళాకారుల విన్యాసాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

# వాలీబాల్ విజేతలకు బహుమతులు



వలిగొండ, జనవరి 15 (నిఘా న్యూస్): వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా తల్వార్ శివాజీ సేన ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్స్ లో గెలుపొందిన విజేతలకు బుధవారం మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ సౌజన్యంతో మొదటి బహుమతి సాధించిన తల్వార్ శివాజీ సేన టీంకు నగదు ప్రోత్సాహంతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి సాధించిన టీ లింగస్వామి టీంకు నగదుతో పాటు షీల్డ్ ను వారు అందించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే.భాస్కర్, జి.బన్నీ తో పాటు గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ ను పరామర్శించిన ఎంపీ కొండా



బాలాపూర్, జనవరి 15 (నిఘా న్యూస్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత, అత్త సరోజనమ్మ దశదినకర్మలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నేతలు కొలన్ శంకర్ రెడ్డి, బిజెపి నూతన అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, భిక్షపతి చారి, కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, టీ శ్రీధర్ రెడ్డి, బంగారు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు గడ్డం వెంకటేష్ తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# గోజాతి సంరక్షణ మహోన్నత వ్రతం



## శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి

కర్నూలు/గోదా గోకులం, జనవరి 15 (నిఘా న్యూస్): గోజాతి సంరక్షణ మహోన్నతమైన వ్రతమని, గో సంతతి వృద్ధితోనే లోకం సుభిక్షంగా ఉంటుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరశి వారులోని గోదాగోకులంనందు వెలసిన శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు కనుమ పండుగ సందర్భంగా గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గోపూజా కార్యక్రమంలో వారు అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి బృందానన రామానుజ జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు అర్చకులు రమేశ్ బట్టర్ ఆచార్యులు, యం.రాంభూపాల్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, రాధాకృష్ణ పి.వి.సుబ్రమణ్యం, పాలాది సుబ్రహ్మణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాల సుధాకర్, బచ్చు నాగ సురేశ్, వేముల ఎల్లయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కనుమ పండుగ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరంతో పాటు మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గోపూజ తోపాటు గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు నిర్వహించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి: ఎంవిఐ



ఉప్పల్, జనవరి 15 (నిఘా న్యూస్): ఉప్పల్ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో రోడ్డు మాసోత్సవాల సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు రవీందర్ రెడ్డి, ఉమ, శ్రీనివాస్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. జాతీ య రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం లేదని పేర్కొన్నారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలు పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయం సిబ్బంది ఏవో కామేశ్వరి, పాల్, అరుణ్, అభిలాష్, స్టీపెన్, అమృత్, కానిస్టేబుళ్లు హరి, రాజ్ కుమార్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో సంక్రాంతి సంబరాలు

- పతంగులను ఎగురవేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్
- చైనా మాంజ వాడొద్దు, ప్రమాదాల దారిన పడవద్దు



భువనగిరి, జనవరి 15 (నిఘా న్యూస్): భువనగిరిలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం భువనగిరిలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పురుగులు ఎగురవేసి యువత విదేశీ మాంజలు, ప్రధానంగా చైన మాంజ వాడొద్దు సహనముతో యువకులు మత సామరస్యంతో హిందూ, ముస్లింలు భువనగిరి నియోజకవర్గంలో కలిసిమెలిసి సోదర భావంతో ప్రతి సంవత్సరం పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన హాజరై పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్య నాగరాజు ఓబీసీ ప్రెసిడెంట్, పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, సోమ రవీందర్ రెడ్డి, గ్యాస్ చిన్న, మాదగోని కిషన్, జువ్వగాని శ్రీధర్ గౌడ్, ఎండి అఖిల్, ఎండి కరీం, డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర



మేడ్చల్, జనవరి 15 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలంలోని రాజ బొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ మరిసటి రోజు కనుమ పండుగ రోజున జాతర జరగడం ఆనవాయితీగా వస్తుంది. ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా దూరపు ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈ జాతర మహోత్సవానికి మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఆలయ చైర్మన్ స్వాగతం పలికి శాలువతో సన్మానం చేశారు. అనంతరం మేడ్చల్ మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. ప్రతి సంవత్సరం తన తండ్రి మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ ఆనవాయితీని కొనసాగిస్తూ భక్తులకు అన్న ప్రసాదాలు అందజేస్తున్నామని మణికంఠ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు రాజ మల్లారెడ్డి, భాగ్యరెడ్డి, మాలోత్ రవి, మహేష్ ముదిరాజ్, వెంకట్, కౌన్సిలర్ తుడుం గణేష్, మాజీ జడ్పీటీసీ అనిత, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



హబ్సిగూడ, జనవరి 15 (నిఘా న్యూస్): శ్రీ మహంకాళి రామ మందిర్ హబ్సిగూడ కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్-1 లోని దేవాలయంలో నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షెడ్ శంకుస్థాపనకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి శ్రీ రామ మందిర్ ఛైర్మెన్ బాబు రావు దేవాలయ ధర్మకర్తలు విపిన్ అగర్వాల్ రమాకాంత్ రెడ్డి, రఘు అమరవాణి ధర్మ రాజు, రాఘవేంద్ర ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, పేట మురళి ముదిరాజ్, కంది శ్రవణ్ రెడ్డి, ధర్మ నాయక్, శ్రీధర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, జావేద్, నర్సింగ్ రావు శంకర్, సాయి శ్రవణ్ వెంకటేష్ రాఘవేందర్, కుమార్ రామకృష్ణ విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు నేతలు గరికపాటి చంద్ర గరికపాటి రమేష్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాపునాడు సంఘానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కాపునాడు నాయకులకు భరోసా ఇచ్చారు.

*-(శ్రీకాళహస్తి, జనవరి 15 (నిఘా న్యూస్):*

# పేదల సంక్షేమం కోసమే సీఎం సహాయ నిధి

## నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి



నంద్యాల, జనవరి 15 (నిఘా న్యూస్): పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లురులోని ఎంపీ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ చాలామంది నిరుపేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం సంతోషకరం అన్నారు.

# చెన్నారెడ్డిపల్లిలో మైసమ్మ తల్లి బోనాలు


## రెండు రోజులపాటు ఘనంగా అమ్మవారి జాతర





మద్దూర్, జనవరి 15 (నిఘా న్యూస్): మండల పరిధిలోని చేన్నారెడ్డి పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ బులెమోని మైసమ్మ జాతర రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. అందులోని భావంగానే మొదటి రోజు గ్రామంలో ఆడ పడుచులంతా అమ్మవారికి బోనాలతో గ్రామంలో వీధుల గుండా ఊరేగిస్తూ డబ్బు చప్పులతో, పోతురాజు విన్యాసాలతో ఆలయానికి చేరుకుంటారు. తదుపరి భక్తులు బోనంలో తెచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి చెల్లిస్తారు. అమ్మవారి జాతర, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, ఆలయం దగ్గర కబడ్డీ టోర్నమెంటును నాయకులు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంటులో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి రెండవ బహుమతులను ప్రధానం చేశారు. ఈ రెండు రోజులపాటు చుట్టుపక్కల వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అమ్మవారి జాతర సందర్భంగా భక్తులకు భోజన ఏర్పాట్లు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారుడిని పరామర్శించిన బీసీవై పార్టీ అధ్యక్షులు



భువనగిరి, జనవరి 15 (నిఘా న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డోలుదెబ్బ, బహుజన డెమోక్రటిక్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లి కృష్ణన్న ని వారి స్వగృహంలో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ బుధవారం కలవడం జరిగింది. తెలంగాణ ఉద్యమం నేపథ్యము అప్పటి పరిస్థితులను వివిధ కుల సంఘాల ఉద్యమ చరిత్రను బెల్లి కృష్ణ, బెల్లి చంద్రశేఖర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సామాజిక ఉద్యమాలు నడిపించడంలో మాలాంటి వారికి ప్రజా నాయకులు ఆదర్శం, స్ఫూర్తి అన్నారు. బెల్లి కృష్ణన్న పూర్తి ఆరోగ్యంతో కోలుకొని మళ్లీ ప్రయాణించాలని బోడె రామచంద్ర యాదవ్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, జూపల్లి రాములు, బెల్లి మధుకర్, బద్రీ, బండ నరేష్, బింగి ఐలయ్య, ప్రకాష్, రామనర్సయ్య, బెల్లి కృష్ణ కుటుంబ సభ్యులు ఉన్నారు.



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్, శ్రీరామ కాలనీ వాసులతో ఎమ్మెల్యే సబితా రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

*-పహాడీషరీఫ్, జనవరి 15 (నిఘా న్యూస్):*

## ఈటలను సన్మానించిన బిజెపి నేతలు



**మనోహరాబాద్, జనవరి 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని బిజెపి ముఖ్య నాయకవర్గం బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా రాబోవు స్థానిక విషయంలో చర్చించారు. ఇందులో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గజ్వేల్ అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా, మాజీ సర్పంచ్ ఐలయ్య, సీనియర్ నాయకులు, పురం మహేష్ బీజేవైఎం నాయకులు, కుమ్మరి నాగరాజు, నేతికుంట శివరాం ఎన్.కిరణ్, ఎన్.సురేష్, పారుశురామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సురానా వైర్స్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం



**నాచారం, జనవరి 15 (నిఘా న్యూస్):** నాచారం పీఎస్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సురానా వైర్స్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపుచేశారు. అగ్ని ప్రమాద సమయంలో కార్మికులు లేక పోవడంతో తప్పిన ప్రమాదం. ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో భయబ్రాంతులకు గురైన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది సకాలానికి చేరుకోవడంతో చల్లారిన మంటలు. అగ్నిప్రమాదానికి గల కారణాలు,పరిశ్రమలో ఆస్తి నష్టంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కార్మికులు సంక్రాంతి పండుగ సందర్భంగా వారి సొంత గ్రామాలకు వెళ్లడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

## ఘట్ కేసర్ లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



**ఘట్ కేసర్, జనవరి 15 (నిఘా న్యూస్):** మకర సంక్రాంత పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ప్రజలు ఆకర్షణీయంగా రంగురంగుల ముగ్గులు వేయటంతో పాటు గాలి పటాలు ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీతో పాటు ఎన్ ఎఫ్ సీ నగర్, అవుషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, ఘనపూర్, మర్రిపల్లిగూడ గ్రామాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గంగిరెద్దులు, హరిదాసులు గ్రామాలలో పర్యటించటం ఆకర్షణీయంగా మారింది. సంక్రాంతి పండుగ సందర్భంగా యువతులు పొద్దున నుండి ఆకర్షణీయంగా ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు, రేగు పళ్లు పెట్టి పాటలు పాడారు. యువకులు కేరింతల కొడుతు గాలిపటాలు ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. చిన్నారి బాలుర నుండి వృద్ధుల వరకు గాలిపటాలు ఎగురవేసి సంబురపడ్డారు.



అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ను డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు మోసిన్ మైనార్టీ నాయకులతో కలిసి కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ తో పాటు డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు, డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ లను మోసిన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంషు, యునస్,డాక్టర్ పాషా, సల్మాన్, సయ్యద్ ఇమ్రాన్, అజార్, మహబూబ్, జావేద్, అర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట జనవరి 15 (నిఘా న్యూస్):*

# మేడారం చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే అడ్లూరి

**ధర్మపురి, జనవరి 15 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం నంది మేడారం రిజర్వాయర్ లో ఉండాల్సిన నీటి సామర్థ్యం కంటే తక్కువ నీటి నిల్వ ఉందని దీని వలన పంట సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి పరిస్థితి వివరించగా వెంటనే స్పందించి బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి రిజర్వాయర్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మేడారం చెరువుకు గొప్ప చరిత్ర ఉందని,గత ప్రభుత్వ హయంలో ఈ చెరువును రిజర్వాయర్ గా మార్చి పైప్ లైన్ ద్వారా సిరిసిల్ల,సిద్దిపేట కు హరీష్ రావు నీటిని తరలించడం జరిగిందన్నారు. ఇక్కడి ప్రాంత రైతాంగానికి నీటి అవసరం ఎంత ఉంది. నీళ్ళ వాట ఎంత వంటి వాటిని గత పాలకులు పట్టించుకోలేదన్నారు. గత పాలకులు చేసిన నిర్వాకంవల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ధర్మపురి తలపున గోదావరి ఉన్న ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉన్నా ఇక్కడి రైతంగానికి సాగు నీరు అందించే విషయంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు వెంటనే స్పందించి గోదావరిలో ఒక టీఎంసి నీటినీ విడుదల చేయడం



జరిగిందన్నారు. మేడారం రిజర్వాయర్ ను నింపడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ధర్మపురి నియోజకవర్గంలో పర్యటన ఉంటుందని వారి ఆధ్వర్యంలో ఈ ప్రాంత ఇరిగేషన్ పై రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేసి సాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూచారం గ్రామంలో బిజెపి నేతల సమావేశం

**మనోహరాబాద్, జనవరి 15 (నిఘా న్యూస్):** రాబోవు స్థానిక ఎన్నికల సమరంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా ముందుకు పోవాలని, రాష్ట్రంలో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వ ఇచ్చిన సంక్షేమ పథకాల వైఫల్యాలను సమిష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అహర్నిశలు పార్టీకి పనిచేస్తూ బిజెపి పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థులను వెన్నంటి ఉండి గెలిపించుకోవాలని మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి ముఖ్య నాయకులకు కార్యకర్తలకు కాళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. సమావేశంలో కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గజ్వేల్ అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా, మాజీ సర్పంచ్ ఐలయ్య, సీనియర్ నాయకులు, పురం మహేష్ బిజెవై ఎం,నాయకులు కుమ్మరి



నాగరాజు, నేతికుంట శివరాం, ఎన్.కిరణ్, ఎన్.సురేష్, పారుశురామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాజుపాలెంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బెల్లంకొండ, జనవరి 15 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులు ఆకర్షించాయి. సంక్రాంతి పండుగను కాళ్లకు కట్టినట్టుగా ముగ్గుల రూపంలో మహిళలు తీర్చిదిద్దారు. ఒకే ముగ్గులో సంక్రాంతిని చూపించడం అబ్బురపరిచింది. సంక్రాంతి అంటే హరిదాసు, పాలు పొంగడం నుంచి రైతు ఇంటికి పంట తేవడం అన్ని కనిపించేలా ముగ్గు వేశారు. అనంతరం ముగ్గుల పోటీలు విజేతలకు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు కుమార్తెలు స్వర్ణ నవ్య చేతుల మీదుగా మొదటి బహుమతి రెండవ బహుమతి, అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు, వడ్డెర సంఘం ప్రెసిడెంట్ ఓర్చు లక్ష్మయ్య, తెదేపా



నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించండి

- **తెలంగాణ సర్కారుకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వినతి**



బాగ్ లింగంపల్లి, జనవరి 15 (నిఘా న్యూస్): పర్యావరణ పరిరక్షణ కు తీవ్ర హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తక్షణమే రాష్ట్రంలో పూర్తి స్థాయిలో నిషేదించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులతో ప్రకృతి విధ్వంసం జరుగుతోందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రంగయ్య బుధవారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. లక్షా 50 వేల కోట్లతో మూసీనది ప్రక్షాళన, చెరువుల పరిరక్షణకు హైడ్రా లాంటి ప్రత్యేక చట్టంతో సాహసో పేత నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ సింగిల్ యూజ్ అనర్థాలపై దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. సమస్యను అధికారులే సరిగ్గా అర్థం చేసుకోలేక పోతున్నారా అన్న ఆలోచన వస్తోందని రంగయ్య పేర్కొన్నారు. కనీసం కొత్త సంవత్సరంలో నైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను భేషరతు గా నిషేదించాలని కోరారు. ఇటీవల ఇదే విషయమై తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి రవి గుగులోతును కలిసి వివరించగా సింగిల్ యూజ్ వాడకాలపై, అమ్మకాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తా మన్నారని హామీ ఇచ్చారన్నారు. అయితే నిషేధం మాత్రమే నిజమైన పరిష్కారమని, ముఖ్యమంత్రి దృష్టి సారించాలని రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# ఇబ్బంది కలిగితే నిర్భయంగా ఫిర్యాదులు చేయండి: జిల్లా ఎస్పీ

**నారాయణపేట, జనవరి 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.




షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు పట్టిష్టంగా అమలు పరచాలి






## జిల్లా పరిషత్ ముఖ్య అధికాకారి కృష్ణా రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 15 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 11న జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సమక్షంలో రైతు భరోనా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటికి అనుగుణంగా బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల స్థాయి, గ్రామీణ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ ముఖ్య అధికారి కృష్ణారెడ్డి హాజరై పథకాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీవాణి, తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి , పంచాయతీ అధికారి మధుసూదన్, మండల వ్యవసాయ అధికారి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కారదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో గొబ్బెమ్మ అమ్మవారిని స్వర్ణ సింహం వాహనంపై నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రజిని టెంపుల్స్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ భద్రయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 15 (నిఘా న్యూస్):*

## శిల్పారామంలో అలరించిన జానపద నృత్యాలు



**ఉప్పల్, జనవరి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేసారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, హరిదాసులు, బుడబుక్కల, జంగమదేవరులు, ఎరుకల సాని, జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి. బుధవారం రమణి సిద్ధి ఆధ్వర్యం లో కిరణ్మయి బోనాల, బాలాజీ శిష్య బృందం కొలువైతి వారంగా సాయి, దశావతారం, కులుకగా నడవరో మొదలైన అంశాలను సమైక్య, దుర్గ, నారాయణి, సాయి ప్రశంస, మైథిలి శరణ్య, స్వప్న, శ్రీనిజ, ఆర్వీ, శాన్వి, శ్రేయ మొదలైన వారు ప్రదర్శించారు. నాట్య గురువులు సుధామాల ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## భద్రంగా ఇంటికి చేరాలంటే నిబంధనలు పాటించాలి

### ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి



**ఉప్పల్, జనవరి 15 (నిఘా న్యూస్):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మోడ్రన్ బేకరీ కార్మికులకు రహదారి భద్రతపై ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం లో ప్రయాణించినప్పుడు సీటు బెల్టు తప్పక ధరించాలని, అతివేగం ప్రమాదకరమని వివరించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ వినియోగించరాదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వెల్లడించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే భద్రంగా ఇంటికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



అయ్యప్ప మాలవేసి 48 రోజుల పాటు అయ్యప్ప దీక్షను నిష్టతో పూర్తి చేసి బాగ్ అంబర్ పేట్ శ్రీకృష్ణ మందిరంలో ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి ప్రవీణ్ గురు స్వామి,గణేష్ రవికాంత్ వెంకట్ తదితరులు.

*-అంబర్ పేట, జనవరి 15 (నిఘా న్యూస్):*

## విపిఎల్ టోర్నమెంట్లో.. 37 బంతుల్లో 106 పరుగులతో నాటౌట్

### నితిన్ గౌడ్ ను అభినందించిన తోటి క్రీడాకారులు




**బీబీనగర్, జనవరి 15 (నిఘా న్యూస్):** వీ పి ఎల్ టోర్నమెంట్లో మొట్టమొదటిసారి సెంచరీ నమోదు. బీబీనగర్ మండలం వెనికిరాల గ్రామంలో గత ఆరు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నటువంటి విపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో చెరుకు నితిన్ గౌడ్ అరుదైన ఘనత సాధించాడు. పింక్ పాంథర్స్ తరపున ఓపనర్ గా బరిలోకి దిగి కేవలం 37 బంతుల్లో 106 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. బిపిఎల్ టోర్నమెంట్లో మొట్టమొదటిసారిగా సెంచరీ నమోదు చేసి, ఎంకిరియాల గ్రామ క్రీడాకారుల హృదయాలలో చక్కటి ఆటగాడుగా నిలిచిపోయాడు. అతనికి గ్రామస్థాయి క్రీడాకారులు కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

# ఎన్నికలప్పుడు చెప్పాం.. ఇప్పుడు చేసి చూపుతున్నాం

- ఆగిన అభివృద్ధి పనులన్నింటికి కూటమి ప్రభుత్వంలో మహర్దశ
- ఆరు నెలల జరిగిన అభివృద్ధిపై మీడియా సమావేశంలో ఎమ్మెల్యే



**పలమనేరు, జనవరి 15 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో చెప్పిన పనులన్నింటినీ ఇప్పుడు చేసి చూపిస్తున్నామని పలమనేర్ శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పెద్ద పంజాని మండలంలోని తమ స్వగ్రామం కెలవాతిలో మకర సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ మీడియాతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా రూ.13 కోట్ల సిసి రోడ్లు,10 కోట్లతో లింక్ రోడ్లు, ఈఏపి ద్వారా 132 కోట్లతో 117 పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇక రూ.29.09 కోట్లతో కౌండిన్య పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్స్, 6.92 కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్. రూ.1.90 కోట్లతో జగజ్జివన్ రామ్ భవనం, గంగన్న శిరస్సు స్టేజ్ -1 క్లియరేన్స్ కోసం రూ.9.32 కోట్లు, గంగన్న శిరస్సు స్టేజ్ -2 క్లియరేన్స్ కోసం 27 కోట్లు, లోవొల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు 45 కోట్లతో సబ్ స్టేషన్ల ఏర్పాటు, పాలి టెక్నిక్ కాలేజ్ బిల్డింగ్ కొరకు రూ.11 కోట్లు,33 ఎకరాల్లో మోడల్ అగ్రికల్చర్ మార్కెట్ ఏర్పాటు.కుంకీ ఏనుగుల ప్రాజెక్ట్, రూ.5.80 కోట్లతో టౌన్ హాల్ ఏర్పాటు, 22 కోట్లతో ఎస్ టి ఫి, ప్లాంట్ ఏర్పాటు. బీసీ బాలికల రెసిడెన్సియల్ రూ.17 కోట్లు, మైనారిటీ బాలికల రెసిడెన్సియల్ కాలేజ్ రూ.15 కోట్లు,వి. కోటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు, రూ.22.65 కోట్లతో కైగల్ ప్రాజెక్ట్, రూ 9 కోట్లతో కోల్డ్ స్టోరేజి, సిప్ (క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్) ద్వారా 110 కోట్లతో పట్టణంలో పూర్తి స్థాయిలో రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు తిరిగి పంపడం జరిగిందని వివరించారు. అంచలంచలుగా పలమనేరు నియోజకవర్గ అభివృద్ధిని చేపట్టి గతంలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో పలమనేరు నియోజకవర్గ పాత్రికేయ సోదరులతో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న మృతి



**నారాయణపేట, జనవరి 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని దాసరి దొడ్డి గ్రామంలో కమ్యూనిస్టు నాయకుడు సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దాసర్ దొడ్డి గ్రామంలో వారి భౌతిక కాయానికి నివాళులర్పించిన మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పీ.నర్సింహా గౌడ్ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ టౌన్ అధ్యక్షులు చిన్న హన్మంతు బిఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్ సాదిక్ కృష్ణ యాదవ్ రాములు గ్రామ నాయకులు వెంకటేష్ భగవంతు, గోవిందరాజ్ వెంకటప్ప సిపిఐ పార్టీ నాయకులు తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## విశాఖలో విజిబుల్ పోలీసింగ్



**విశాఖపట్నం, జనవరి 15 (నిఘా న్యూస్):** విశాఖపట్నం నగర సిపి డా.శంకబ్రత భాగ్చి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా నగర ప్రజల భద్రత దృష్ట్యా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను విచారించి బహిరంగంగా మద్యపానం చేసిన వారిపై చర్యలు తీసుకున్నారు. పలు వాహనాలు తనిఖీ చేశారు.

## చిన్నారులతో పని చేయిస్తున్న యాజమాన్యాలపై కొరడా

### బాల కార్మికులను షెల్టర్ హోమ్ కు తరలించిన పోలీసులు

**ఘట్ కేసర్, జనవరి 15, (నిఘా న్యూస్):** చిన్నారులతో పని చేయిస్తున్న యాజమాన్యంపై కొరడా గెలిపించిన ఘట్కేసర్ పోలీసులు. ముగ్గురు బాలలను పట్టివేత, వారిని హోమ్ షెల్టర్ కు తరలించిన పోలీసులు. ఘాట్ కేసర్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘట్కేసర్ ఇ డబ్ల్యూ ఎస్ కాలనీలో ఉన్న బెంగళూరు బేకరీలో ఇద్దరూ బాల కార్మికులు పనిచేస్తుండగా మరొకరు తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న చాయ్ గ్లాస్ హొటల్లో పనిచేస్తుండగా పోలీసులు రిస్క్యూ చేసి పట్టుకున్నారు. వాళ్ల కార్మికులకు పని చేయిస్తున్న యాజమాన్యంపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి బాల కార్మికులను జువెనిల్ జస్టిస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారిని షెల్టర్ హోమ్ కు తరలించినట్టు వారు తెలిపారు. ఇక పైనుంచి ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే వారికి చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంక్రాతి అందరి జీవితల్లో వెలుగులు తేవాలి

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, జనవరి 15 (నిఘా న్యూస్):** నియోజకవర్గ ప్రజల్లో జీవితల్లో ఈ సంక్రాతి వెలుగులు తేవలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా ఎమ్మెల్యే పతంగులు ఎగరవేశారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు మంచి చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవి శ్రీనివాస్, విఠల్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, అజీమ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ సభ్యులను అభినందించిన చంద్రబాబు



**పాకాల, జనవరి 15 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పత్తిపాటి వారి పల్లిలో మహా ప్రస్థానా ట్రస్ట్ ద్వారా నిర్మించిన హెల్త్ కేర్ ఎటిఎం సెంటర్ గురించి విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ట్రస్ట్ సభ్యులను అభినందించారు. నారావారిపల్లి లోని నివాసంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగింది, ట్రస్టు సభ్యుల్ని అభినందించడమే కాకుండా ప్రభుత్వం నుండి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు





**కూచిపూడి, జనవరి 15 (నిఘా న్యూస్):** కూచిపూడి, మొవ్వ మండలం చిన ముత్తెవి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 14వ తేదీ మధ్యాహ్నం శివాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వర్గీయ ఊచా కోటేశ్వరావు, బండి కోటేశ్వరరావు, ఉగాది శేషయ్య స్ఫూర్తి దాయకంతో ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గులు, కుర్చీలాట, పరుగుపందెం, ఆట, పాట తదితర ఐదు రకాల ఆటలు నిర్వహణలో మొత్తం 96 మంది క్రీడాకారులు పాల్గొనటం జరిగినది. మహిళలు, చిన్నారులు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగినది. గ్రామస్తుల సహాయ, సహకారాలతో గత మూడు సంవత్సరాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, రైతులు యువతీ యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటల పోటీలను తిలకించారు. పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి ప్రతి ఆటకి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు గ్రామ పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు చేతుల మీదుగా అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ వెటర్నరీ జూనియర్ ఆఫీసర్ జి.వెంకటయ్య, రావూరి రమేష్, క్రోవి కేశవ, యరా శివుడు, రావూరి రాజా పోతుల చందు, కూనపురెడ్డి చిట్టిబాబు, యరా పట్టాభి, ఏ.కే.మోహన్ రావు, పి.లక్ష్మణరావు, ఇషాక్, రాజులపాటి రాంబాబు, సహదేవుడు, క్రోవి సూర్యనారాయణ, తోట ప్రసాద్, కూనపు రెడ్డి మురళి, శరత్ బాబు, కూనపు రెడ్డి శ్రీనివాసరావు, పులి రాముడు, మహిళా సంఘం తరఫున మేరీ, నాగులు, మణి, లావణ్య, నాగలక్ష్మి, జయలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు శీలం నారాయణ రావు, వాకా రామచంద్రరావు, ఎం డి కరీముల్లా, ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి గాయకులు పాడిన పాటలు గ్రామ పెద్దలను ఆలోచింప చేశాయి. ఆటల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు, సహాయ సహకారాలు అందించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కనుమ సంబరాలు

### గోమాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబీకులు






**పలమనేరు, జనవరి 15 (నిఘా న్యూస్):** పలమనేరులో కనుమ సంభరాలు బుధవారం ఘనంగా జరిగాయి. పెద్దపంజాని మండలం కెలవాతి లో జరిగిన కనుమ వేడుకలలో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తమ కుటుంబీకులతో కలసి పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులతో కలసి గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాంప్రదాయ ప్రకారం గ్రామ పురవీధులలో గోవులను ఊరేగించారు.

## చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తప్పనిసరి

### శిశు వైద్యనిపుణులు డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, జనవరి 15 (నిఘా న్యూస్):** చలికాలంలో చిన్నారులలో దగ్గు, జలుబు, జ్వరం, ఆయాసం, నిమోనియా, తదితర అనారోగ్య సమస్యలు రావడానికి ఆస్కారం ఉంటుంది కావున. చలికాలం చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని చిన్నారుల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గలత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం వహిస్తే చిన్నారులలో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు అధికమై ఊపిరితిత్తులలో వాపు రావడం, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడడం, డొక్కలు ఎగరవేయడం, అతిగా జ్వరం రావడం, ఆహారం తినకపోవడం, తదితర అనారోగ్య లక్షణాలు పెరుగుతాయని వెల్లడించారు. చిన్నారులలో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే చిన్నారుల వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమమైన మార్గం అని హితవు పలికారు. డాక్టర్ల సూచనల ప్రకారం వైద్యం చేయించాలని కోరారు. చలికాలంలో చిన్నారుల ఆరోగ్య విషయంలో పాటించవలసిన ఆరోగ్య పద్ధతులను సూచించారు. చిన్నారులు వెచ్చని ప్రదేశంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఉన్ని దుస్తులు ధరించడం శ్రేయస్కరం అన్నారు. శీతల పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. బయటి ఆహార పదార్థాలను నిషేధించడమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఏడాదికోసారి ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ ఇప్పించాలని గుర్తు చేశారు. చిన్నారులకు అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు తల్లిదండ్రులు నేరుగా ఔషధాల దుకాణానికి వెళ్లి మాత్రలు, ఔషధాలు ఖరీది చేసుకుని వినియోగించరాదని పునరుద్ఘాటించారు.

## కళాకారుడు బాలరాజు మృతి

### గత 50 సంవత్సరాలుగా ఆయన సృష్టించిన కళారూపాలకు తెలుగు రాష్ట్రాలలో పూజలు




**వరంగల్, జనవరి 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రాంతానికి చెందిన కళాకారుడు చిమ్మని బాలరాజు బుధవారం మృతి చెందారు. వారు తయారు చేసిన శిల్పాలు వివిధ దేవాలయంలో గత 50 సంవత్సరాలుగా తాను చేసిన విగ్రహాలను ప్రతిష్టించిన, ప్రతి ఒక్కరు కూడా ఇప్పటికీ ఆయన తయారు చేసిన విగ్రహాలను పూజిస్తున్నారు. తన కళారూపాలు లేకున్నా కలకాలం మన మనసులో ఉండిపోతాయి. అతను తయారు చేసినటువంటి కళారూపాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న దేవాలయాలలో ప్రతిష్టాపించి ప్రతిరోజు పూజలు అందుకుంటు న్నాయి వారు పరమపదించడం వరంగల్ జిల్లా రంగశాయిపేట ప్రాంతానికి తీరనిలోటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, పూర్ణ చందర్, వనం శరత్ బాబు పద్మశాలి సంఘం బాధ్యులు రంగసాయిపేట ప్రజలు, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## చంద్రబాబును కలిసిన వార్డు అధ్యక్షురాలు రేవతి





**తిరుపతి జనవరి 15 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లకు టిడిపి మహిళా నాయకురాలు 38వ వార్డు అధ్యక్షురాలు రేవతి పుష్పగుచ్ఛం నందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లె సీఎం స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబును టిడిపి వార్డు అధ్యక్షురాలు సింగాలగుంట రేవతి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు రేవతి మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏడు నెలలలో ప్రజలకు మంచి పాలన అందించిందని ఇది మంచి ప్రభుత్వం అని మరో 20 ఏళ్లు పాటు ఈ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఐటి కంపెనీలు గాని అలాగే ఇతర దేశాల నుంచి పెట్టుబడి కంపెనీల ద్వారా రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. అలాగే ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అమరావతిని అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్ర రాజధానిని దేశంలోనే గొప్ప రాజధానిగా నిర్మించేందుకు చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నారని, అందుకు మేమంతా తగిన సహాయ సహకారాలను అందించేందుకు పార్టీ బలోపేతానికై సభ్యత్వం నమోదు కార్యక్రమంలో తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

## గీత కార్మికుడికి జాగృతి ఫౌండేషన్ సాయం



**బోనకల్, జనవరి 15 (నిఘా న్యూస్):** మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన గీతకార్మికుడు మంద తిరుపతిరావు కల్లు గీత గీస్తుండగా ఇటీవల తాటిచెట్టు మీద నుండి కిందపడి వెన్నముకకు గాయామై మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ చైర్మన్, జాగృతి హాస్పటల్స్ అధినేత ప్రముఖ వైద్యులు కేసగాని రాజశేఖర్ తిరుపతిరావును పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. తిరుపతిరావు కుటుంబ సభ్యులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి చెక్కును అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ మాట్లాడుతూ గీత కార్మికులకు అండగా నిలించేందుకు జాగృతి ఫౌండేషన్ను స్థాపించనట్లు తెలిపారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జాగృతి ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. రానున్న రోజుల్లో జాగృతి ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న, తోడేటి దుర్గాప్రసాద్, కుక్కల నాగేశ్వరరావు, బెల్లకొండ శరత్, సంపెట వాసు, సిపిఐ నాయకులు బుర్రి నాగేశ్వరరావు, మరీదు నాగేశ్వరరావు, పోతగాని పుల్లారావు, ఉపేందర్, మందా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదా కళ్యాణం



**తిరుమల. జనవరి 15 (నిఘా న్యూస్):** టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలో గల మైదానంలో బుధవారం రాత్రి కన్నుల పండువగా గోదా కళ్యాణం జరిగింది. ముందుగా శ్రీకృష్ణస్వామి, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి అర్చకస్వాములు కల్యాణ వేదిక మీద వేంచేపు చేశారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆద్యంతంగా అలరించింది. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమాచార్య సంకీర్తనలను సుమధురంగా ఆలపించింది. అనంతరం తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శ్రీవిష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, రక్షాబంధనం అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. సర్కారు సంకల్పం,భక్తుల సంకల్పం, మధుపర్క నివేదనం,వస్త్ర సమర్పణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. ఆతరువాత మహా సంకల్పం, స్వామి,అమ్మవార్ల ప్రవరలు, మాంగల్యపూజ, మాంగల్య ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన హోమము,లాజ హోమము, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. వారణమాయిరం, మాలా పరివర్తనం, అక్షతారోపణం జరిపి చివరగా నివేదన, మంగళ హారతులు నిర్వహించారు. గోవింద నామ సంకీర్తనలతో గోదా కల్యాణం కార్యక్రమం ముగిసింది. టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు, ఎస్వీ సంగీతనృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఉమా ముద్దు బాల తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న.. మందకృష్ణ మాదిగ సభను విజయ వంతం చేద్దాం




**తిరుపతి, జనవరి 15 (నిఘా న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, మందకృష్ణ మాదిగ ఈనెల 21వ తేదీ చిత్తూరుకు విచ్చేయు సందర్భంగా జరుప తలపెట్టిన మహాసభకు మాదిగ కులస్తులంతా తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా. ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర, రామకృష్ణ, గోపి, వాసుదేవ, రాజేంద్ర, సుబ్బరాజు, ధనుంజయ్, రామ్మూర్తి, బాలాజీ, శివయ్య మాదిగలు వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ తమ సోదరులు మాల కులస్తులకు అధిక శాతం సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. దశాబ్దాల కాలంగా తాము ఎదగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తమ కులస్తుల విద్యార్థి తో మాట్లాడుతూ త్వరలో మీకు మంచి రోజులు వస్తాయని హామీ ఇవ్వడం, తమకు ఆనందంగా ఉందని కొనియాడారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందని చెప్పకనే చెప్పారన్నారు.


## ఐనోలు మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్ద పట్నం

### భక్తులతో కిటకిటలాడిన అయినవోలు జాతర

### నెత్తిపై బోనంతో హిజ్రాల సందడి







**వరంగల్, జనవరి 15 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లాలోని అయినవోలులో బుధవారం కనుమ సందర్భంగా అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు కోరిన కోరికలు తీరాలని స్వామివారికి పట్నాలు వేయడం జరిగింది. ఆలయంలో కురుమ ఒగ్గు పూజారులు మజ్జిగ రాజయ్య పెద్ద కురుమ మజ్జిగ రాజు మజ్జిగ సమ్మయ్య ఆధ్వర్యంలో పట్నాలు వేశారు. జాతరలో హిజ్రాలు నెత్తిపై బోనాలు ధరించి ఆలయం చుట్టూ డప్పు చప్పులతో గజ్జల లాగులతో మువ్వలతో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా అయినవోలు మల్లికార్జున స్వామికి జై అంటూ ఐలోని మల్లన్న నామస్మరణతో ఆలయం అంతా మారు మోగింది. వివిధ జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. మల్లన్న స్వామికి పట్నాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఐలన్న స్వామి చల్లంగా చూడు అంటూ స్వామివారిని వేడుకున్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

### 30 ఏళ్లుగా ముగ్గుల పోటీలు

### కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహ



**వరంగల్, జనవరి 15 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 42 డివిజన్ రంగశాయిపేటలో కాకతీయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఇంటింటా ముగ్గుల పోటీలను నిర్వహించామన్నారు. దీనికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తమ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల హేమంత్ కుమార్ అందే సునీల్ కుమార్ న్యాయ నిర్ణేతలుగా జక్కం దామోదర్, ఏలుగు రవి కుమార్, కోల రాము, బొలిశెట్టి కమలాకర్ చెక్క కళ్యాణ్ వ్యవహరించారు. కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు 30 ఏళ్లుగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు సేవాసమితి కమిటీ అభినందనలు తెలిపారు. చుక్కల విభాగంలో విజేతలు ప్రథమ కొత్త బాయి సులోచన ద్వితీయ బత్తిని సంధ్యారాణి తృతీయ పోశాల మాధవి డిజైన్ విభాగంలో ప్రథమ పెంచాలా నిర్మయి ద్వితీయ పెద్ది లావణ్య తృతీయ కటకం సునంద కన్సోలేషన్స్ మండల హర్షిన బైరి రమ్యశ్రీ కొంగోండి పవిత్ర ఏరువ మాధురి మోతే నిశాంక తత్తరి హన్సిక బండి మాధవి అడుప బిందు అడుప రమాదేవి భక్తి అశ్విని ముత్తినేని మానస ఖడ్గం రాధిక చిమ్మని మౌనిక గెలుపొందారు. విజేతలకు కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములుతోపాటు న్యాయ నిర్ణేతలు బహుమతులను అందించారు.

# సత్యమ్మ మహిమ గలిగిన దేవత

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రాపురం, జనవరి 15 (నిఘా న్యూస్):** సత్యమ్మ మహిమ గలిగిన గ్రామదేవత అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రామచంద్రాపురం మండలం అనుపల్లి గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత సత్యమ్మకు బుధవారం రాత్రి ఎమ్మెల్యే పులివర్తి నాని పూజా ద్రవ్యాలు,పట్టు వస్త్రాలతో సారె సమర్పించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నానికి గ్రామ పెద్దలు కూటమి పార్టీల నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పట్టి దిష్టి తీశారు. యువత బాణాసంచా పేల్చుతూ, మరొకవైపు బ్యాండ్ మేళాలకు డప్పుల మోతలకు చిందులు వేస్తూ కేరింతల కొట్టారు. బాలికలు గొబ్బెమ్మల పాటలు పాడుతూ, అడుగులు వేస్తూ ఆడారు. ఊరేగింపుగా సాంప్రదాయ బద్ధంగా ఎమ్మెల్యే నాని పూజా ద్రవ్యాలతో పాటుగా పట్టు వస్త్రాలను



తలపైన తీసుకొని వెళ్లి సత్యమ్మకు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి దర్శన భాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే నానికి అమ్మవారి శేష వస్త్రాలను సమర్పించి, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం కొన్ని అనివార్య కారణాల వలన ఇక్కడికి రాలేకపోయానని, ఇందుకు చింతిస్తున్నాను అన్నారు. అనుపల్లి గ్రామం అంటే తనకెంతో ఇష్టమని ఇక్కడ ప్రజలతో మమేకమవడం తనకు సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అందరూ కలిసిమెలిసి రావాలని కోరారు. అనుపల్లి పంచాయతీలోని అన్ని ఆవాస గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడానికి ఏర్పాట్లు చేస్తానన్నారు. అందరూ కలిసిమెలిసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ బింధు మాధవి, సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి,నాయుడు ముందస్తునాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, ఆక దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల పండుగగా కనుమ వేడుకలు

### రంగన్నగూడెంలో ఘనంగా కనుమ పండుగ వేడుకలు

**బాపులపాడు, జనవరి 15 (నిఘా న్యూస్):** గ్రామ రైతుల రెక్కల కష్టంలో చేదోడుగా నిలిచిన మన పాడి పశువులు. వ్యవసాయంలో రైతులకు తోడుగా ఉన్న పశువులకు కృతజ్ఞతలు తెలిపే పండుగ కనుమ అని సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో రంగన్నగూడెం రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉదయం కనుమ పండుగ సందర్భముగా గంగిరెద్దుల మేళం నిర్వహించి పశువులకు ప్రత్యేక పూజలు చేసి వాటికి కృతజ్ఞతగా గారెలు, అరటి పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పంటల పండగ అని అందరికీ తెలిసిందే, కానీ పంటలు బాగా పండాలంటే పశువుల సహాయం కావాలిగా అందుకే సంక్రాంతి మరునాడు కనుమని పశువుల పండుగగా పిలుస్తారని అన్నారు. తమకి సుఖ సంతోషాలను అందించడం కోసం పశువులు పోషిస్తున్న పాత్రను రైతులు మర్చిపోరని, తమకి జీవనాధారమైన పశువుల పట్ల కృతజ్ఞతగా కనుమ రోజున వాటికి విశ్రాంతినిచ్చి పూజిస్తారని అన్నారు. ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందరు బాగుంటేనే సంక్రాంతి అనే ఉద్దేశంతో వివిధ వర్గాలకు 4,700 కోట్లు బకాయిలు చెల్లించడానికి నిధులు విడుదల చేశారని గుర్తుచేశారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో రాబోవు 5 సంవత్సరాలలో అన్ని రకాలుగా



నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయం అన్నారు. అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు, దాతలు, సంక్రాంతికి వచ్చిన ఎన్.ఆర్.ఐ లు గ్రామములో ప్రత్యేకంగా సమావేశమై సంక్రాంతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల పార్టనర్ షిప్ (పి4) విధానంలో రంగన్నగూడెం గ్రామాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమములో ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు తుమ్మల దశరధరామయ్య, ఎన్.ఆర్.ఐ కసుకుర్తి దశరథ్, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మొవ్వా శ్రీనివాసరావు, కనకవల్లి శేషగిరిరావు, మొవ్వా వేణుగోపాల్, మరీదు తిరుపతిరావు, దాతలు ఆళ్ళ నాగేశ్వరరావు, ఆళ్ళ నరశింహారావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు కసుకుర్తి జవహర్ లాల్ నెహ్రూ, చాపరాల సతీష్, నందమూరి విశ్వశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మకండ్రిగ సత్యమ్మ తల్లికి పట్టు వస్త్రాలు



- ఉత్సవాలలో భాగంగా కమ్మకండ్రిగలో ముగ్గుల పోటీలు
- ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

**రామచంద్రాపురం, జనవరి 15 (నిఘా న్యూస్):** రామచంద్రాపురం మండలం కమ్మకండ్రిగ పంచాయతీ కమ్మకండ్రిగ గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో వెలసిన సత్యమ్మ తల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు. ముందుగా కమ్మకండ్రిగ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. సత్యమ్మ తల్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు తీర్ధ ప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను తిలకించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డయ్య రాజును అభినందించిన సీఎం చంద్రబాబు

**తిరుపతి, జనవరి 15 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతంలో వశిష్ట పాఠశాల స్థాపించి సామాన్య పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న విద్యాదాత,సంఘ సేవకులు డాక్టర్ రెడ్డయ్య రాజును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. నారావారిపల్లెలో ముఖ్యమంత్రిని కలిసిన రెడ్డయ్య రాజు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 35 సంవత్సరాలగా విశిష్ట విద్యా సేవలు అందిస్తున్న రెడ్డయ్య రాజు యూఎస్ఏ ఐఏఓ నుండి గౌరవ డాక్టరేట్ ను పొంది, జాతీయస్థాయిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచార్యదేవోభవ అవార్డును,ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఆర్య పురుష అవార్డును, శ్రీ సాయి కళా ఫౌండేషన్ చేత విశ్వవిద్యారత్న వంటి అవార్డులను సాధించడం ఆయన నిస్వార్ధ సేవా దృక్పథానికి నిదర్శనం అన్నారు. పిల్లల్లో విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని రెడ్డయ్య రాజు దుస్సాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ దేవరాజు నాయుడు, పాఠశాల డైరెక్టర్ కేసీ రెడ్డయ్య రాజు, ఎం.కిషోర్ కుమార్ రాజు,డాక్టర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచార్యదేవోభవ అవార్డును,ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఆర్య పురుష అవార్డును, శ్రీ సాయి కళా ఫౌండేషన్ చేత విశ్వవిద్యారత్న వంటి అవార్డులను సాధించడం ఆయన నిస్వార్ధ సేవా దృక్పథానికి నిదర్శనం



అన్నారు. పిల్లల్లో విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని రెడ్డయ్య రాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ దేవరాజు నాయుడు, పాఠశాల డైరెక్టర్ కేసీ రెడ్డయ్య రాజు, ఎం.కిషోర్ కుమార్ రాజు,డాక్టర్ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితులతో కలిసి సంక్రాంతి సంబరాలు



**రామంతాపూర్, జనవరి 15 (నిఘా న్యూస్):** చిన్ననాటి స్నేహితులతో కలిసి సంక్రాంతి సంబరాలను ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్ననాటి మిత్రులతో పతంగులు ఎగురవేసి ఆనందంగా గడిపి, చిన్ననాటి మదుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ రైతులను రాజుగా మార్చే పండుగ పంట చేలు కోతలతో ఇచ్చే కానుక కమ్మనైన వంటలతో కడుపు నింపే కనుమ, భోగి సంక్రాంతి అందరి ఇంట్లోనూ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.



## ఋషులు దేవతలకు ఆహ్వానం పలికిన జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి, జనవరి 15 (నిఘా న్యూస్):** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయంలో సోమ స్కంద మూర్తి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ఆభరణాలతో అలంకరించి మంగళ వాయిద్యాలతో మేళ, తాళాలతో కనుమ పండుగ రోజున ఊరేగించారు. స్వామి అమ్మవారు 14 కిలోమీటర్లు కొండ చుట్టూ వెళ్లి కొండ మీద ఉన్న ఋషులు పరివార దేవతలు మునులు, మాఘ మాసంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కళ్యాణానికి ఆహ్వానం పలికేందుకు అమ్మవారు ప్రతి ఏడాది వెళ్తారు. దీనినే గిరి ప్రదక్షిణ అంటారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి,స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు మరియు భక్తులు పెద్ద ఎత్తున ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

## కోడిపందాలను వీక్షించిన ఎమ్మెల్యే





**ఇల్లందు, జనవరి 15 (నిఘా న్యూస్):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడులో జరిగిన సంక్రాంతి సంబరాల్లో సతీ సమేతంగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లక్ష్మీ దంపతులు. అట్లాగే అక్కడ జరిగే కోడి పందాల పోటీలను వీక్షించి వాటిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, శ్రీనివాస్, వసంత్ తదితరులు హాజరైనా

## మెడకు చుట్టుకున్న చైనా మాంజ



**ఉప్పల్, జనవరి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్ద చైనా మాంజా తగిలి సంవర్ధన్(29) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి మెడకు గాయం అయింది. కుషాయిగూడ నాగార్జున కాలనీ చెందిన ఆయన విధుల నిమిత్తం ఉప్పల్ లోని డీఎస్ఎల్ కు వెళ్తుండగా ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్ద మెడకు మాంజా చుట్టుకుని తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హాస్పిటల్ కు తరలించి వైద్యం అందించారు.

### ఆధార్ కార్డులాగే...

# ప్రతి విద్యార్థికి అపార్ కార్డ్

- ప్రతి విద్యార్థికి పలు విధాలుగా ప్రయోజనకరం
- టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు

**ధర్మపురి, జనవరి15 (నిఘా న్యూస్):** నియోజక వర్గంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఎయిడెడ్ స్కూల్సలలో, కాలేజీలలో అపార్ కార్డు గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపార్ అంటే ఆటో మేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని తెలిపారు.దీనిని కేంద్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తుందన్నారు. అందరికి ఆధార్ కార్డు ఉండి దానిలో 12అంకెల నంబర్ ఉంటుందని ఆ నంబర్ కొడితే అందరి బయోడేటా తెలుస్తాయన్నారు.అలాగే పాన్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు తెలుస్తాయని,ఆధార్ కార్డు దేశ పౌరునిగా ఏ విధంగా గుర్తింపునిస్తుందో అలాగే విద్యార్థులకు కూడ కేజీ టు పీజీ వరకు ప్రైవేటు ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీలలో జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారికి ఒక ఐడి కార్డు ఎలా జారీ చేస్తారో ఆ ఐడి కార్డు పేరే అపార్ అంటారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు చాలా బెనిఫిట్స్ జరుగుతాయన్నారు. అవి ఏంటంటే ఆన్ లైన్ లోఏదైనా దరఖాస్తు చేయాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో వెళ్లాలి. ఏదైనా జాబ్ కి వెళ్లాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో ఉన్న ఒక ఫైల్తో వెళ్లాలి.ఏదైనా సర్టిఫికెట్ ఎక్కడైనా పోతుందేమోనని భయంతో జాగ్రత్తగా వెళ్తామని భౌతికంగా మన వద్ద ఉండవలసినది ఇలాంటి సందర్భాల్లో మన సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న వాటిని ఈ అపార్ట్ కార్డు ద్వారా పొందవచ్చు నని తెలిపారు. భౌతికంగా, ఫిజికల్గా ఎలాంటి సర్టిఫికెట్స్ వెంట తీసుకు వెళ్లకుండా అపార్ కార్డు నెంబర్ ఇస్తే ఉద్యోగాలకు, పాఠశాల,కాలేజీ, యూనివర్సిటీలలో మార్చుకొనుటకు సులువుగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. బర్త్ సర్టిఫికెట్స్లో ఒక పేరు స్పెల్లింగ్



మిస్టేక్స్తో ఉంటుంది.స్టడీ సర్టిఫికెట్స్లో స్పెల్లింగ్ మిస్టేక్స్తో ఒక పేరు ఉంటుంది.తల్లిదండ్రుల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్తో ఉంటాయి. వీటిని సరి చేసుకోవడానికి ఈ ఆపార్ కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు, విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తో,కరస్పాండెన్స్తో సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. పోయిన సర్టిఫికెట్లను తిరిగి పొందటానికి ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు. అపార్ ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక ఐడిగా జీవితాంతం ఉపయోగపడుతుందన్నారు. జాతీయ విద్యా విధానం 2020లో కేంద్ర విద్యా విధాన పరిషత్ అన్ని రాష్ట్రాలలోనూ ఈ అపార్ కార్డును పాస్ చేయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం,కాల్వ కుమార్,వడ్కాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న మాజీ నక్సలైట్..?

### తిరగబడిన అరూర్ గ్రామస్తులు




**వలిగొండ, జనవరి 15 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్ట ఆనుకొని 409 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిని పిట్టల శంకర్ అనే వ్యక్తి బడా బాబుల అండతో ఎకరాల కొద్దిగా ప్రభుత్వ భూమి అక్రమిస్తున్నాడు. విషయం తెలుసుకున్న అరుర్ గ్రామ ప్రజలు కసరబోయిన లింగయ్యతో ప్రజలు 200 మంది అక్కడికి వెళ్లి ఇక్కడ సదరం చేయవద్దని అడగగా వాళ్ల మీదికి జెసిపితో దూసుకొస్తూ వాళ్లని నాకు ఎమ్మార్వో ఆర్డీవో సర్టిఫికెట్ ఇచ్చినారు. అందుకే నేను సదరం చేసుకుంటున్నా అని వాగ్వివాదానికి దిగారు. ఇక్కడ ప్రజల ఆందోళనతో దయచేసి ప్రభుత్వం గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూమిలో గోర్లు మేకలు, బర్లు మేయడానికి స్థలం లేదని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పిట్టల శంకర అనే వ్యక్తిని 12 ఏళ్ల క్రితం వలిగొండ మండల పరిధిలో లోతుకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో మూడెకరాల 3.2 గుంటలు ఇచ్చిన భూమిని చేసుకుంటూ, మళ్లీ వచ్చి లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట దగ్గర 409 సర్వే నెంబర్లు ఎకరాల కొద్దిగా షాపు చేసి బడా బాబుల అండతో గ్రామ ప్రజలను బెదిరిస్తూ నేను నక్సలైటు మీరు ఎవరు నన్ను ఏమి చేయలేరని 10 ఎకరాల దాకా సదరం చేశాడు ఇది సదరం చేయవద్దని గవర్నమెంట్ ఎంఆర్ఓ ఆర్డిఓ కలెక్టర్, ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

## శవంతో ధర్నా చేసిన ప్రజాసంఘాల నాయకులు

**పలమనేరు, జనవరి 15 (నిఘా న్యూస్):** పలమనేరు రూరల్ మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన దళిత శివ కుమార్ హత్యను ఖండిస్తూ ప్రజా సంఘాల నాయకులు పలమనేరు పట్టణములో గల అంబేద్కర్ సర్కిల్ నందు శవంతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కులు సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, బిఆర్ఎస్ అధ్యక్షులు శివాడీ గోవిందు, మాలల జేఏసీ నాయకులు కత్తి శ్రీనివాసులు, డప్పు కళాకారుల సంఘం గుర్రం సుబ్రహ్మణ్యం, బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివ మాట్లాడుతూ శివకుమార్ కుటుంబాన్ని సర్వ నాశనం చేసింది కాక అతన్నే అతి కిరాతకంగా హత్య చేసిన షమీర్,అతనికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దుర్మార్గులు చేసిన హత్యతో అనాధలైన శివ కుమార్ బిడ్డలకు ప్రభుత్వమే కార్పొరేట్ విద్యను అందించాలని, మృతిని కుటుంబానికి ఐదు ఎకరాలు వ్యవసాయ భూమి, ఒక కోటి రూపాయలు పరిహారం అందించాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దళితులకు, మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించే కఠినమైన చట్టాలుతో పాటు అధికారుల ద్వారా ఎస్సీ, ఎస్టి కాలనీలో అవగాహన




సదస్సులు నిర్వహించే విధంగా పాలసీ తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, బాలయ్య, వెంకటేష్, రవికుమార్, మాజి సర్పంచ్ కుప్పయ్య, ఎంపిటిసి, రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్వార్లతో పతంగుల దుకాణం పై దాడి



**తూప్రాన్, జనవరి 15 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని వాటర్ ట్యాంకు వద్ద సంక్రాంతి పండుగ రోజున పతంగుల దుకాణం కొట్టు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు జరిగింది. అయితే కొంతమంది బురుక సిక్కుల యువకులు పతంగుల దుకాణం వద్దకు వచ్చి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అతి తక్కువ ధరకు పతంగులను విక్రయించాలని పతంగుల దుకాణ యజమానులను బూతులతో దూషించడం జరిగింది. అనంతరం వారు విభేదించి మా వ్యాపారం నా ఇష్టం అని విభేదించడంతో ఆ బురక సిక్కుల దుండగులు, తల్వార్లతో వారి ఇంటి పైన దాడి చేసి చంపేస్తామని బెదిరించారు. ఇందుకు గాను తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో తూప్రాన్ పిఎస్ లో దుండగులను తీసుకొని వచ్చి విచారణ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శివానందం తెలిపారు.

## పతంగులు ఎగుర వేస్తూ బీజేపీ బూత్ అధ్యక్షుడి మృతి



**బాలాపూర్, జనవరి 15 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని బూత్ నెం 242 బీజేపీ అధ్యక్షుడు కే మహేష్ యాదవ్ పతంగులు ఎగరేస్తూ ప్రమాద వశాత్తూ బిల్డింగ్ పై నుండి కిందపడి మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నేత, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మృత దేహానికి పూల మాల, బీజేపీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ మరణం బాధాకరం ఒక చురుకైన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కె. సోమేశ్వర్, టి రమేష్ ముదిరాజ్, వి. గోపి, కాశీరామ్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**వలిగొండ, జనవరి 15(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన మీసాల తరుణ్ కుమాం ర(22) బుధవారం వ్యవసాయ బావి వద్ద కానుగు చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని చుట్టుపక్కల వారు గమనించి దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఫిర్యాదుదారుడు మీసాల బిక్షపతి, అతని రెండవ కుమారుడు మీసాల తరుణ్ కుమార్ ఇంటికి ఆలస్యంగా వచ్చినందుకు తండ్రి మందలించినందుకు మనస్థాపం చెంది కానుగు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

### వెల్తీ హెల్తీ, హ్యాపీ సొసైటీ కోసం...

# స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047

- సంక్రాంతి పండగకు సొంత గ్రామాలకు రావడం మంచి సంప్రదాయం
- ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలన్నదే లక్ష్యం
- నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు






**చంద్రగిరి, జనవరి 15 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణం నందు ముఖ్య మంత్రి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి వారి సొంత గ్రామాలకు వస్తున్నారు. ఇది మంచి సంప్ర దాయంగా మారుతోంది. ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047తయారు చేశాం. గతంలో సమైఖ్యాంధ్ర ప్రదేశ్గా ఉన్నప్పుడు నేను పిలుపునిచ్చిన విజన్ 2020 ద్వారా దేశంలో అధిక పర్ క్యాపిటా ఇన్కమ్ పొందే విధంగా తెలంగాణా రాష్ట్రం తయారైంది. ప్రపంచం మొత్తంలో కూడా తెలుగు వాళ్ళు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదించే వారుగా ఎదుగు తున్నారు. అలాగే ప్రపంచం మొత్తంలో తెలుగు వారు గొప్ప ఎంటర్ ప్రేన్యూర్కు చిరునామాగా మారుతు న్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ కోసం స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 తయారు చేశాం. అందుకోసం ప్రభుత్వం పనిచేస్తోంది. వ్యక్తి ఆనందంగా ఉండాలి, కుటుంబం ఆనందంగా ఉండాలి, సమాజం కూడ ఆనందంగా ఉండాలి.

అన్ని వర్గాలను అభివృద్ధి పరచేందుకు సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో 4 వేలు,6 వేలు,10 వేలు 15 వేలకు సామాజిక భద్రత పెన్షన్లను పెంచి ఇస్తున్న రాష్ట్రంగా మన రాష్ట్రం ఉంది. ప్రతి నెల మొదటి తేది నాడు పెన్షన్ ఇస్తున్నాం. ఐవి ఆర్ ఎస్ టెక్నాలజీ ఉపయోగించి ఫీడ్ బ్యాక్ పరిశీలిస్తే భారత దేశంలోనే ప్రజలకు అత్యంత సంతృప్తికారంగా అందిస్తున్న విధానంగా మన రాష్ట్ర పెన్షన్ విధానం ఉంది. 199 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదవారికి 5రూపాయలకే భోజనం అందిస్తున్నాం. భవిష్యత్తులో ప్రతి నియోజక వర్గంలో ఒక అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. దీపం నేనే ప్రారంభించ. ఇప్పుడు దీపం 2 క్రింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్లు అందిచడంలో భాగంగా ప్రస్తుతం ఒక గ్యాస్ సిలిండర్ అందించాం. పండుగ కానుకగా ఉద్యోగులు, పోలీసులు చిన్న కంట్రాక్టర్ లకు ఎప్పుడు నుంచో పెండింగ్ లో పలు అంశాలకు సంబందించిన రూ.6700 కోట్లు విడుదల చేసాం. కేసరి మొన్న ఇచ్చింది దాంట్లో పోలవరం నిర్వాసితులకు ఏడు సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న 996 కోట్లు ఇచ్చాము. 125 కోట్లు సిఎం రిలీఫ్ కింద విడుదల చేశాం. 4,56,000 మందికి సంబంధించిన ధాన్యం కొనుగోలు పెండింగ్ బకాయిలు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో 6,655 కోట్లు విడుదల చేశాం. పాత బకాయిలు 1600 కోట్లు ఉంటే వాటిని కూడా విడుదల చేశాం.

ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తోంది. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా 2 లక్షల 8 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఫౌండేషన్, ప్రారంభోత్సవాలు జరిగే పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది ఇది ఒక చరిత్ర పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం తో ప్రజలకు మంచిగా అన్ని రంగాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నాం. పేద వాళ్ళు పేద వాళ్ళు గా ఉండకూడదనే ఉద్దేశం తో పీ4 పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ విధానం తీసుకుని వస్తున్నాం. అప్పుడు అందరు ఆనందంగా ఉంటారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అని చెప్పా,వన్ ఫ్యామిలీ వన్ ఎఐ నేర్చుకోవాలి. అన్ని వ్యవస్థలు గాడిలో పెడతాం అందరికీ న్యాయం చేస్తాం. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అనిమిని రవి నాయుడు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com